విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily






సంపుటి : 3 | సంచిక : 338 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 30 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


### విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్ కోసం

## భూముల అన్వేషణ



- రిలయన్స్ డేటాసెంటర్‌కు భూముల అన్వేషణ
- విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో పరిశీలన
- విశాఖలో 295 ఎకరాలు గుర్తింపు
- సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం శ్రీసత్యసాయి జిల్లాలో భూములు

**అమరావతి**

దేశంలో దిగ్గజ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖ పరిసర ప్రాంతాల్లో దాదాపు 1,200 మెగావాట్ల ఏఐ ఆధారిత డేటాసెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.1.60 లక్షల కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. డేటా సెంటర్ ఏర్పాటుకు గాను రూ. 1.08 లక్షల కోట్లను సంస్థ ఖర్చు చేయనుంది. అదే విధంగా డేటాసెంటర్‌కు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి కోసం పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 52 వేల కోట్లు ఖర్చు చేసేలా ప్రభుత్వానికి రిలయన్స్? ఇండస్ట్రీస్ పలు ప్రతిపాదనలను పంపింది. గత ఏడాది నవంబరులో వివరాలు 2లో..



## మే 4న బీజేపీ హ్యాట్రిక్ ఖాయం

- ఐదు రాష్ట్రాల్లో మాదే విజయం: ప్రధాని మోదీ
- బంగాల్‌తో సహా 4 రాష్ట్రాలు, యూటీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం
- ఓటింగ్‌లో చురుగ్గా పాల్గొంటున్న ప్రజలకు అభినందనలు
- మే 4న ఫలితాలు వికసిత భారత్ సంకల్పాన్ని బలోపేతం చేస్తాయి
- డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల యూపీ అభివృద్ధిపథంలో సాగుతోంది
- 'ఎన్నికల ఫలితాలతో వికసిత్ భారత్ సంకల్పం బలోపేతం'

### మోడల్ పాఠశాలలుగా

# ప్రభుత్వ స్కూళ్లు

- విద్యార్థుల ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మోడల్ పాఠశాలలుగా మార్చడానికి ప్రత్యేక కార్యచరణ
- ఈసారి 10శాతం ప్రవేశాలు పెంచే విధంగా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

విశాలమైన తరగతి గదులు. ఆకట్టుకునే ఆట స్థలాలు. ఆపార అనుభవం, అంకితభావం కలిగిన గురువులు. వీటన్నింటికీ మించి పైసా ఖర్చు లేకుండానే దొరికే ఉత్తమ విద్య. ఇవీ రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల ప్రత్యేకతలు. రాష్ట్రాన్ని ఏలుతున్న రాజకీయ నాయకుల నుంచి ఐఏఎస్?ల వరకు చాలా మంది ఇక్కడ చదువుకున్నవారే. దీంతో ప్రైవేటు స్కూల్స్ బాట పట్టిన పిల్లలను తిరిగి సర్కారు బడులకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన, అభ్యసనతో పాటు వారి సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై దృష్టి సారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రవేశాల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇందులో ఎమ్మెల్యేలు, ఇతర వివరాలు 2లో..




### కలిసికట్టుగా

# పని చేద్దాం

- పదవి నా బాధ్యతను మరింత పెంచింది
- అంతా కలిసి తెలుగుదేశం పార్టీ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ ముందుకు సాగుదాం
- ఢిల్లీ రాజకీయాలు, గల్లీ రాజకీయాలు రెండూ తెలుగుదేశం పార్టీకి తెలుసు
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటమే మన బలం
- ఒక్కడినినే అహం లేకుండా కలసికట్టుగా పని చేద్దాం
- నేతలకు పిలుపునిచ్చిన లోకేశ్

**అమరావతి**

'మీలో ఒకడిని, మీ వాడిని, అన్నగారి కుటుంబంలో అతి చిన్నవాడిని' కాబట్టి అంతా కలిసి తెలుగుదేశం పార్టీ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ కలసికట్టుగా ముందుకు సాగుదామని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ నేతలకు పిలుపునిచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని స్పష్టం చేశారు. ఒక్కడినినే అహం లేకుండా కలసికట్టుగా పని చేద్దామని నాయకుల్ని కోరారు. రాష్ట్రంలో సైకో పార్టీ సినిమాకు శుభం కార్డు వేసేది పసుపుసైన్యమేని లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలతో కలసి కట్టుగా వివరాలు 2లో..



## కోస్తాకు చల్లని కబురు

- రాయలసీమలో మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు!
- రాష్ట్రంలో 3 ప్రాంతాల్లో భిన్న వాతావరణం
- వెల్లడించిన అమరావతి కేంద్రం

**అమరావతి**

గరిష్ఠ ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. 'వర్షాలు రాకపోయినా పర్వాలేదు. వాతావరణం చల్లబడితే చాలు!' అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అమరావతి వాతావరణ కేంద్రం రానున్న 7రోజుల సమాచారం వెల్లడించింది. మూడు ప్రాంతాల్లో వేర్వేరు వివరాలు 2లో..

## అండమాన్‌లో జరుగుతున్నది అభివృద్ధి కాదు



- పర్యావరణ నాశనం- రూ.లక్షల కోట్ల దోపిడి
- అండమాన్‌లో జరుగుతున్నది అభివృద్ధి కాదు
- అతిపెద్ద పర్యావరణ చౌర్యం
- లెఫ్టినెంట్ గవర్నర్ రాజులా వ్యవహరిస్తున్నారు : రాహుల్ గాంధీ



## ఉత్తర భారతదేశ నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొందగలడు?

- ఆలయ ప్రవేశ హక్కుకు సంబంధించిన అంశంపై నిర్ణయం తీసుకునేటప్పుడు, ఆ హక్కును కోరుతున్నది
- భక్తుడా లేదా నాస్తికుడా అనే విషయాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని వ్యాఖ్య

# ప్రభంజనం ఎన్డీయేదే




- ఐదు రాష్ట్రాల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..
- మే 4న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది.
- తమిళనాడు: డీఎంకే కూటమి: 125-145, అన్నాడీఎంకే కూటమి: 65-80, టీవీకే: 18-24.
- కేరళ: ఎల్‌డీఎఫ్: 55-65, యూడీఎఫ్ 75-87, ఎన్డీయే: 0-3.
- పుదుచ్చేరి: బీజేపీ కూటమి: 16-19, కాంగ్రెస్ కూటమి: 10-12.
- బంగాల్: తృణమూల్ కాంగ్రెస్: 177-187, బీజేపీ: 95-100.
- యాక్సిస్ మై ఇండియా:
- అసోం: బీజేపీ కూటమి: 88-100, కాంగ్రెస్ కూటమి 24-36.

వివరాలు 2లో..



## పాత చట్టాలే చాలు

- విద్వేష ప్రసంగాల నియంత్రణపై సుప్రీం కోర్టు కీలక ఆదేశం
- విద్వేష ప్రసంగాల్ని ఆపేందుకు కొత్త మార్గదర్శకాలు అవసరం లేదు
- ఈ అంశంలో చట్టబద్ధమైన శూన్యత లేదు

# విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్ కోసం భూముల అన్వేషణ

-మొదటిపేజీ తరువాయి


విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో డేటాసెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం, రిలయన్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే అందుకు అనుగుణంగా భూములను కేటాయింపులు చేయాలని ఇటీవల ప్రభుత్వాన్ని సంస్థ కోరడం గమనార్హం.

**విశాఖలో 295 ఎకరాలు గుర్తింపు**

రిలయన్స్ డేటా సెంటర్‌కు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో గల ఏదో ఒక ప్రాంతంలో భూములను కేటాయించాలని రిలయన్స్ సంస్థ కోరుతోందని సదరు ఉన్నతాధికారిలో ఒకరు వెల్లడించారు. ఒకేచోట 600 ఎకరాలు కేటాయించాలని రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రభుత్వాన్ని కోరింది. విశాఖలో సుమారు 295 ఎకరాలను ఏపీఐఐసీ ఇప్పటికే గుర్తించగా, మిగిలిన మరో రెండు జిల్లాల్లో సైతం ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉన్నటువంటి భూములను పరిశీలిస్తోండటం గమనార్హం. అయితే దీనికి సంబంధించిన టువంటి ప్రక్రియ అంతా కూడా ఓ కొలిక్కి వచ్చిన తర్వాత భూముల పరిశీలనకు రిలయన్స్ ప్రతినిధులు ఏపీకి విచ్చేయనున్నారు.

**దశల వారీగా భూముల సేకరణ**

అదే విధంగా పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు గాను రిలయన్స్ ఇండస్ట్రీస్ శ్రీసత్యసాయి జిల్లా అమడగూరు మండలంలో ఏర్పాటు చేసే సుమారు 23,500 ఎకరాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. అంతేకాకుండా డేటా సెంటర్ నిర్వహణకు అదే రీతిలో దానికి అవసరమయ్యే విద్యుత్‌కు గాను దాదాపు 9,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుండటం గమనార్హం. దీంతో పాటు అందుకు సంబంధించి సంస్థ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అక్కడ ఉత్పత్తి చేసినటువంటి విద్యుత్‌ను సెంట్రల్ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ ద్వారా విశాఖపట్నంలోని డేటా సెంటర్‌కు వినియోగించాలనేది



రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రధాన ప్రతిపాదనగా గమనించవచ్చు. దీంతో పాటు మొదటి దశలో భాగంగా మొత్తం 1,800 మెగావాట్ల సౌర ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తుంది. దీనికి సుమారు 8,000 ఎకరాలను ప్రభుత్వం కేటాయించినది. మిగిలిన మరికొన్ని భూములను సైతం దశలవారీ పద్ధతిలో సేకరించుకోనుంది.

మరికొన్ని సంస్థలు సైతం

విశాఖపట్నంలో మొత్తం 6,000 మెగావాట్ల డేటా సెంటర్ల కేంద్రాలను ప్రధానంగా ఏర్పాటు చేయాలనేది కూటమి ప్రభుత్వ సంకల్పం. అయితే ఆ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే దాదాపు 1,000 మెగావాట్ల గూగుల్ డేటాసెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయడం శుభపరిణామం. మరో సంతోషకరమైన విషయం ఏమిటంటే రిలయన్స్ 1,500 మెగావాట్ల డేటాసెంటర్ ఏర్పాటుకు అవసరమైనటు వంటి ప్రక్రియ సైతం వేగవంతమైంది. దీంతో పాటు మరో ప్రముఖ దిగ్గజ సంస్థ అయిన బ్రూక్‌ఫీల్డ్ సైతం దాదాపు 1,000 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు గాను ప్రజా ప్రభుత్వంతో ఇప్పటికే ఒప్పందాన్ని కుదుర్చుకోవడం మరో విశేషం. సిఫి సంస్థ కుడా 500 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోండటం గమనార్హం.

# మారని తమ్ముళ్లు...


**విజయవాడ :** ఒకరి తర్వాత మరొకరు. ఒక ఇష్యూ తర్వాత మరో రచ్చ. ఎమ్మెల్యేలే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో..లేక వివాదాలే వాళ్లను వెతుక్కుంటూ వస్తున్నాయో తెలియదు కాని.. ప్రతి నెల రోజులకో ఎమ్మెల్యే తీరు ఇష్యూ అవుతోంది. టీడీపీ అధినేతకు హెడెక్ అవుతోంది. పర్సనల్ లైఫ్ వేరు. పబ్లిక్ లైఫ్ చాలా సున్నితమైంది. ప్రజా జీవితంలో ఉన్న నేతలు..వారి చుట్టున్న వాళ్లు చిన్న మిస్టేక్ చేసిన పెద్ద రచ్చ అవుతోంది. పొలిటికల్ లైఫే తలకిందులైన సందర్భాలు ఉన్నాయి. అందుకే చేసే ప్రతీ..మాట్లాడే ప్రతీ మాట ఎంతో ముఖ్యం. రాజకీయ నాయకులు అయితే ఎంత జాగ్రత్తగా ఉంటే అంత బెటర్. ఎంత ఆచితూచి వ్యవహరిస్తే అంత మంచిది. దూకుడే పేరు తెచ్చి పెట్టినా..ఆ దూకుడు స్వభావమే నట్టేట ముంచొచ్చు. సింపుల్ లివింగ్, లో ప్రొఫైల్..హై థింకింగ్‌కు అలవాటు పడిన వారికే బెటర్ పొలిటికల్ ఫ్యూచర్ ఉంటుందన్నది..సీనియర్ లీడర్లను చూస్తే అర్థమవుతోంది. ఎమ్మెల్యేలు సరిగ్గా ఉంటే సరిపోదు..వారి కుటుంబ సభ్యులు, అనుచరులు, సిబ్బంది అందరి ప్రవర్తన లెక్కలోకి వస్తుంది. చివరకు ఎమ్మెల్యేతో ఫోటో దిగిన వ్యక్తి ఏదైనా తప్పు చేసి దొరికినా..అది ఆ ప్రజాప్రతినిధి మెడకు చుట్టుకోవడం ..ఆయన సమాధానం చెప్పుకునే పరిస్థితులకు దారితీస్తుంది.ఏ పొలిటికల్ లీడర్ అయినా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే..తాము చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని. అది పబ్లిక్ మీటింగ్‌లో కావొచ్చు. రోడ్డు మీద కావొచ్చు. ఎక్కడైనా ప్రవర్తన చాలా ముఖ్యం. ఎప్పుడూ ఏ రూపంలో వివాదంలో చిక్కుకోవాల్సి వస్తుందో చెప్పలేమ్. ఏ మాత్రం టంగ్ స్లిప్ అయినా..ఎక్కడ తమ బిహేవియర్ డిఫరెంట్‌గా కనిపించినా..మీడియా, సోషల్ మీడియా చెడుగుడు ఆడేస్తుంది. ఆ తర్వాత ఎన్ని వివరణలు ఇచ్చుకున్నా..ఎన్ని కవర్ డ్రైవ్‌లు చేసినా డ్యామేజ్ కంట్రోల్ అవడం కష్టం. ఒక ఎమ్మెల్యే చేసే మిస్టేక్ ఆయనకే పరిమితం కాదు. ఓవరాల్ పార్టీకి బ్యాడ్‌నేమ్ తెస్తున్న పరిస్థితి.టీడీపీ ఎమ్మెల్యేల విషయంలో సీన్ మరోలా ఉంది. ఎప్పుడూ ఎవరో ఒక ఎమ్మెల్యే వివాదాల్లో చిక్కుకోవడం..సీఎం చంద్రబాబు సీరియస్ అవడం కామన్ అయిపోయింది. అందరిదీ ఒక కథ అయితే..కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



ఎపిసోడ్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే అయిన సురేంద్రబాబుకు నియోజకవర్గంలో మంచి పేరే ఉందంటున్నారు తెలుగు తమ్ముళ్లు. ఆయన ఎలాంటి కాంట్రవర్సీలు, అనవసర విషయాలకు జోలికి వెళ్లరని చెప్తున్నారు. కానీ టోల్ ప్లాజా ఎపిసోడ్‌లో ఆయన అనుచరులు చేసిన వీరంగం పెద్ద రచ్చ అయింది. చివరకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు రియాక్ట్ అయి కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించే వరకు వచ్చింది.టోల్ గేట్ దగ్గర ఏం జరిగింది.. తప్పు ఎవరిదన్న విషయం పక్కన పెడితే జరగాల్సిన ఇష్యూ జరిగింది. టీడీపీ, కూటమి ప్రభుత్వంపై విమర్శలు రావడం..డ్యామేజ్ కంట్రోల్ కోసం చర్యలు తీసుకోవడం చకచకా జరిగిపోయాయి. అయినా చర్చకు, విమర్శకు అవకాశం ఇచ్చినట్లు అయింది. ఇక్కడ ఎమ్మెల్యే విషయంలో ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేకున్నా..ఆయన ముందే టోల్ గేట్ సిబ్బందిపై అనుచరులు దాడి చేశారన్న వార్తలు తీవ్ర విమర్శలకు దారితీశాయి.సీఎం చంద్రబాబు పదేపదే ఎమ్మెల్యేలకు సూచిస్తున్నది ఇదే. పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. చిన్న ఇష్యూనే కదా ఏం కాదు అనుకుంటే కుదరదు అంటూ పదే పదే హెచ్చరిస్తూ వస్తున్నారు. ప్రజాప్రతినిధుల బిహేవియర్ చాలా ఇంపార్టెంట్. జనం మన ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటారన్న విషయం గుర్తూ చేస్తూనే ఉన్నారు. అయినా అక్కడక్కడ ఎమ్మెల్యేలు..పొరపాటుగానో..కావాలనో రచ్చకెక్కడం, ఇష్యూకు తెరలేపడం రెగ్యులర్ అయిపోయింది. అనవసర విషయాలు, కాంట్రవర్సీల్లో వేలు పెడుతున్న ఎమ్మెల్యేల విషయంలో ఇప్పటికే పలుసార్లు సీరియస్ అయిన సీఎం చంద్రబాబు..ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు నాటికి కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# తీరనున్న కనిగిరి ప్రాంత వాసుల కల

**ఒంగోలు :** పశ్చిమ ప్రకాశం, మార్కాపురం జిల్లావాసులు.. ముఖ్యంగా కనిగిరి ప్రాంత ప్రజల కలనెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైలు సౌకర్యం త్వరలోనే అందుబాటులోకి రానుంది. గుంటూరు నుంచి కనిగిరి వరకు ప్యాసింజర్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులకు ప్రతిపాదనలు పంపారు. వారంలో ఆరు రోజుల పాటూ రైలును నడిపేలా ప్రతిపాదించారు. రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం సహకారంతో రైల్వే ప్రాజెక్టుల పనులు వేగవంతం అవుతున్నాయి. పాత ప్రాజెక్టులతో పాటుగా కొత్త ప్రాజెక్టులు కూడా ఒక్కొక్కటిగా పట్టాలెక్కుతున్నాయి. రాష్ట్రంలో కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగవంతం చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా, ప్రస్తుతం మార్కాపురం జిల్లా కనిగిరి వరకు పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం పాముూరు వైపుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కనిగిరి వరకు రైల్వే లైన్ పనులు పూర్తికావడంతో అక్కడి వరకు రైళ్లు నడపాలని ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులతో పాటుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. రైల్వేశాఖకు విన్నవించారు.కనిగిరివాసుల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసే దిశగా ఓ ముందడుగు పడింది. నడికుడి టు శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్‌లో కనిగిరి వరకు



ప్యాసింజర్ రైలును నడిపేందుకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. గుంటూరు నుంచి గుండ్లకమ్మ మీదుగా కనిగిరి వరకు ఈ రైలును నడిపేందుకు గుంటూరు రైల్వే డివిజన్ అధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈ నెల 24న ఆ వివరాలు అధికారుల దగ్గరకు చేరాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం వారంలో ఆరు రోజుల పాటూ గుంటూరు నుంచి కనిగిరి వరకు ఈ కొత్త సర్వీస్‌ను నడపాలని ప్రతిపాదించారు. ఈ ప్యాసింజర్ రైలు గుంటూరులో ఉదయం 8.30 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1 గంటకు కనిగిరి చేరుకునేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2 గంటలకు కనిగిరి నుంచి బయల్దేరి రాత్రి 7 గంటలకు గుంటూరు చేరుకునేలా ప్లాన్ చేశారు. అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే పూర్తి షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు.నడికుడి టు శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్‌లో కనిగిరి వరకు రైలును నడపాలని గతంలోనే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రైల్వే అధికారులకు విన్నవించారు. ఇటీవల రైల్వే అధికారుతో మాట్లాడటంతో సానుకూలంగా స్పందించారు. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు పూర్తికావడం, ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందబాటులోకి రావడంతో ఎలాంటి ఇబ్బందులు లేవు అంటున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా పూర్తి చేయడంతో.. కొత్తగా ప్యాసింజర్ రైలును కనిగిరి వరకు నడిపేందుకు దాదాపుగా లైన్ క్లియర్ అయినట్లేనని చెబుతున్నారు. కనిగిరి నుంచి ప్యాసింజర్ రైలు ప్రారంభమైతే ఆ ప్రాంతం నుంచి రాజధాని ప్రాంతమైన గుంటూరుకు కనెక్టివిటీ కూడా పెరుగుతుందంటున్నారు. కనిగిరి మాత్రమే కాదు పొదిలి, దర్శి ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. మొత్తం మీద మార్కాపురం, పశ్చిమ ప్రకాశం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది.

## మోడల్ పాఠశాలలుగా ప్రభుత్వ స్కూళ్లు

-మొదటిపేజీ తరువాయి

ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. ఈసారి 10శాతం ప్రవేశాలు పెంచే లక్ష్యంగా పని చేయాలన్నారు. చదువు మధ్యలో మానేసేవారి సంఖ్యను సున్నాకు తీసుకురావాలని సూచించారు. బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, పిల్లల హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని ఇప్పటికే అధికారులకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

**మోడల్ పాఠశాలలుగా ప్రభుత్వ స్కూళ్లు**

తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మోడల్ పాఠశాలలుగా మార్చడానికి మంత్రి నారా లోకేశ్ కార్యాచరణ రూపొందించాలని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరిచే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం గోపవరంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుని కంటే శిక్షణ పొంది ఉంటారని, అటువంటి ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.

**గతం కంటే 10% అధికంగా ప్రవేశాలు**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు శనివారం రోజు ఎటువంటి బ్యాగ్?లు, పుస్తకాలు పాఠశాలకు తీసుకెళ్లవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో గతం కంటే 10% అధికంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్ది, మన పిల్లలకు మంచి విద్యను అందించేందుకు మంత్రి లోకేశ్ కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికీ ఎక్కడైనా విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఉంటే వారిని వెంటనే గుర్తించి పాఠశాలలకు వెళ్లేలా చూడాలి. విద్యార్థులకు యూనిఫాం, మధ్యాహ్న భోజనం, 15 వేల రూపాయలను ప్రభుత్వం అందిస్తోంది. గతంలో కంటే 10 శాతం అధికంగా ఈ సంవత్సరం ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెరగాలి. పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్ డేను కొనసాగిస్తున్నాం".

**పిల్లల జీవితాలతో ఆటలు**

అయితే గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక రంగాలను నాశనం చేసి, పిల్లల జీవితాలతోనూ ఆడుకుంది. టీచర్లకు సరైన శిక్షణ ఇవ్వకుండానే అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టింది. 5 ఏళ్లలో కనీసం ఒక్క ఉపాధ్యాయ పోస్టును సైతం భర్తీ చేయలేదు. నిరంకుశంగా బడుల వీలినం చేపట్టింది. దీంతో వైఎస్సార్సీపీ హయాంలో పిల్లలు కొంతమంది ప్రైవేటు వైపు మళ్లగా మరికొందరు స్థోమత లేక బడి మానేశారు. కూటమి సర్కార్ రాగానే సమస్యలను చాలా వరకు చక్కదిద్దింది. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేసింది. ప్రాథమికోన్నత, హైస్కూల్ ప్లస్ విధానాలు రద్దు చేసింది. అనేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఇప్పుడు విద్యార్థులను ప్రభుత్వ బడులకు తిరిగి తీసుకొచ్చేందుకు గురువులు నడుం బిగించారు. "ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" నినాదంతో ఓ కార్యక్రమం చేపట్టాలని సంకల్పించారు.

## కలిసికట్టుగా పని చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తూ ముందుకు సాగుదామని నాయకులకు పిలుపునిచ్చారు. ఢిల్లీ రాజకీయాలు, గల్లీ రాజకీయాలు రెండూ తెలుగుదేశం పార్టీకి తెలుసని వెల్లడించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటమే మన బలం అన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడుతూ వారి సమస్యలు తీర్చే బాధ్యత అంతా తీసుకోవాలని సూచించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా, చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయనే విషయం గుర్తిద్దామన్నారు.

**అహకారం లేకుండా ప్రజల కోసం పనిచేద్దాం**

రాష్ట్రంలో ఉన్న సైకో పార్టీ సినిమా విధ్వంసమైతే, తెలుగుదేశం సినిమా అభివృద్ధి అని లోకేశ్ స్పష్టం చేశారు. బెంగుళూరులో ఉంటున్న క్రెడిట్ చోరీ నాయకుడిది ఇక బెంతాహై అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 3 రోజులు బెంగుళూరులో ఉంటూ, మరో మూడు రోజులు హైదరాబాద్?లో, ఒకరోజు తాడేపల్లిలో ఉండే నాయకుడుది బెంతాహై అని ఎద్దేవా చేశారు. అహంకారంతో విర్రవీగితే ప్రజా ఫలితం ఎలా ఉంటుందో 2024లో చూశామన్న లోకేశ్, వైనాట్ అని విర్రవీగిన వాళ్లకి క్రికెట్ టీం మాత్రమే మిగిలిందని గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకులు అహకారం లేకుండా ప్రజల కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగాలని లోకేశ్ ఆకాంక్షించారు. తాను 2029లో కూటమి గెలవాలని పొరపాటుగా అంటే 15 ఏళ్లని తానంటుంటే, 2029 అంటావేంటంటూ పవనన్న తనతో గొడవపడ్డారని తెలిపారు. పెద్దన్నగా పవన్ కల్యాణ్ కష్టసమయంలో నిలబడ్డారని గుర్తు చేశారు. కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. అధినేత కంటే కనీసం ఒక గంటసేపైనా ఎక్కువ పని చేద్దామని పిలుపునిచ్చారు.

**అలక అనే జబ్బు వీడి సంస్కరణల కోసం**

శిక్షణ తరగతుల్ని ప్రతీ ఒక్కరూ గౌరవించి హాజరు కావాలని లోకేశ్ కోరారు. అలక అనే జబ్బు వీడి సంస్కరణల కోసం కలసి పోరాడదామని పిలుపునిచ్చారు. నమ్మకున్న సిద్ధాంతాల కోసం అహర్నిశలూ కష్టపడాలని హితబోధ చేశారు. నాలుగు గోడల మధ్య ఎంతసేపైనా కూర్చుని ఒకరినొకరం కన్విన్స్ చేసుకుందామని కోరారు. పార్టీ నిర్ణయం తీసుకున్నాక అంతా దానికి కట్టుపడాల్సిందేనని స్పష్టం చేశారు. ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో ఒకే ప్రభుత్వం కొనసాగేలా అమలవుతున్న సక్సెస్ ఫార్ములా ఇక్కడా అమలు కావాలని తేల్చిచెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు, నేతలు లోకేశ్?కు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులందరితోనూ లోకేశ్ ఫొటోలు దిగారు. కార్యక్రమం అనంతరం మహానాడు నిర్వహణపై నేతలతో సమావేశమయ్యారు.

## "కోస్తాకు చల్లని కబురు"

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. ఉత్తర కోస్తా చల్లబడే అవకాశాలున్నా దక్షిణ కోస్తాలో ఉక్కపోత, రాయలసీమలో ఉష్ణోగ్రత మరో 3డిగ్రీలు పెరిగే అవకాశాలున్నాయని తెలిపింది.

రాష్ట్రంలో రాగల 7రోజులకు సంబంధించిన వాతావరణం, వర్షాలు, ఉష్ణోగ్రతకు సంబంధించిన వివరాలను అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దాదాపుగా ఇప్పుడున్న పరిస్థితే కొనసాగే అవకాశాలున్నా అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఆ తర్వాత మూడురోజులు ఇపుడున్న పరిస్థితే కొనసాగనుంది.

దక్షిణ కోస్తా, ఉత్తర కోస్తా, రాయలసీమలో వాతావరణం భిన్నంగా ఉండబోతుంది. ఉత్తర కోస్తాలో వర్షాలు, దక్షిణ కోస్తాలో ఉక్కపోత వాతావరణం, రాయలసీమలో ఎండలు దంచికొట్టే అవకాశాలున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీల వరకు పెరిగే ఛాన్స్ ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

ఉత్తర కోస్తాలో ఏప్రిల్ 30 నుంచి మే 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఒకటీ రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అదే విధంగా ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

దక్షిణ కోస్తాలో ఏప్రిల్ 30 నుంచి మే 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఒకటీ రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అదే విధంగా ఉరుములు, మెరుపులు, వేడి, తేమతో కూడిన అసౌకర్య వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

రాయలసీమలో ఏప్రిల్ 30 నుంచి మే 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఒకటీ రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. అదే విధంగా ఒకటీ, రెండు చోట్ల ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

కాగా కోస్తా, యానాం, రాయలసీమలో రాగల 5 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పు లేదని, ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాయలసీమలో 2 నుంచి 3డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

## పంచాయతీ రోడ్లు పరిశుభ్రంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.




**అనకాపల్లి పెన్ సత్తా:** జిల్లాలో పంచాయితీ కనెక్టివిటీ రోడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే

కొణతాల రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం రేబాకలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాల్లోని అన్ని పంచాయతీలలో ప్రతి బుధవారం "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పంచాయతీ నుండి మరో పంచాయతీ కనెక్టవిటి రోడ్లతో పాటు పంచాయతీలలో ఉన్న రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా చింతనిప్పల అగ్రహారం ఎస్సీ కాలనీ పంచాయితీ రోడ్లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండలు తీవ్రత వడగాల్పుల వల్ల పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు చేపట్టాలి.

● జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి పెన్ సత్తా: ఏప్రిల్ 29** జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన ఎండలు మరియు వడగాల్పుల దృష్ట్యా, పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టడానికి మరియు కార్మికుల భద్రతను కాపాడడానికి అధికారుల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ తో కలిసి పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు నిర్వహించాలని పారిశ్రామిక భద్రతా ఆడిట్ బృందాన్ని ఆదేశించారు. ముఖ్యంగా మండే స్వభావం గల పదార్థాలు, పేలుడు పదార్థాలు మరియు ఇతర ప్రమాదకర రసాయనాలతో పనిచేసే కెమికల్, ఫార్మాస్యూటికల్, పెట్రోలియం మరియు గ్యాస్ ఆధారిత పరిశ్రమలపై ఈ తనిఖీ బృందం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫైర్ హైడ్రంట్లు, ఎక్స్‌టింగ్యుషర్లు మరియు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థల పనితీరు, కార్మికుల కోసం తాగునీరు, తగిన విశ్రాంతి సమయాలు మరియు రక్షణ పరికరాల లభ్యత, బాయిలర్లు, ప్రెజర్ వెసల్స్, పైప్‌లైన్లు మరియు ఎలక్ట్రికల్ సిస్టమ్స్ యొక్క భద్రత, మాక్ డ్రిల్స్ నిర్వహణ, తరలింపు ప్రణాళికలు మరియు ఆసుపత్రులతో సమన్వయం తదితర అంశాలపై తనిఖీ బృందం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, కాబట్టి పారిశ్రామిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పరిశ్రమలు అప్రమత్తంగా ఉంటూ కార్మికుల మరియు స్థానిక ప్రజల భద్రతను కాపాడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం పి.కె.పి ప్రసాద్, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వెంకటరమణ, బాయిలర్ల జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వీరభద్రరావు, ఎపిపిసిబి ఏఈ సూర్యబాల, జిల్లా కార్మిక శాఖ అధికారి సుజాత మరియు డ్రగ్ కంట్రోల్ అధికారి ఇంద్రాణి, సీఈఐజి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం.



**నాతవరం పెన్ సత్తా:ఏప్రిల్ 29** మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల్ లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్ అయిన మండల రెవెన్యూ అధికారి చందన రేఖ మండల అభివృద్ధి అధికారి సత్య శ్రీనివాస్ మండల వ్యవసాయాధికారి జి సుగుణ (వెలుగు ) గోవింద మరియు పోలీస్ డిపార్ట్మెంట్ శేఖర్ బాబు నాతవరం మండలలో గన్నవరం మెట్ట లో గల " శ్రీ వెంకట దుర్గా ట్రేడర్ "నందు 38 టన్నుల యూరియా మరియు " శ్రీ దుర్గా రామలింగ ట్రేడర్ " నందు 40 టన్నులు యూరియా ను అందుబాటులో ఉన్నట్లు ఎరువుల దుకాణమును ఇన్స్పెక్షన్ చేసినప్పుడు గమనించడం జరిగింది. అందుబాటులో ఉన్న ఎరువులు స్టాక్ బుక్ ను సరిపోలినట్లుగా గమనించడం జరిగింది.

# మా భూములు"సెజ్ "లకు ఇచ్చేది లేదు.




" సెజ్ "ని వ్యతిరేకిస్తు ఆర్లే చంద్రయ్య పేట రైతులు ఆందోళన.

**కె.కోటపాడు/అనకాపల్లి జిల్లా పెన్ సత్తా:** మా భూములు "సెజ్" లకు ఇచ్చెది లెదని ఆర్లే గ్రామానికి చేందిన రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. గ్రామ సచివాలయం ముందు సెజ్ కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేసారు. అనకాపల్లి జిల్లా కె.కోట పాడు మండలంలో సెజ్ భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి యువరాజ్ పర్యటన చేశారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అధికార్లు రహస్యంగా పర్యటన చేయడాన్ని రైతులు తప్పు బట్టారు. దీనికి వ్యతి రేకంగా ఆర్లే చంద్రయ్య పేట రైతులు సచి వాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేసి వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న రైతు సంఘం కోశాధికారి గండినాయన్ బాబు సిఐటియు మండల కార్యదర్శి ఇర్లే నాయుడు బాబు కె వి పి ఎస్ జిల్లా అద్యక్షులు గాడి ప్రసాద్ రైతులకు మద్దతు తెలిపారు. సెజ్ లకు భూములు ఇచ్చేది లెదని ఏడాదిగా రైతులు వ్యతిరేకిస్తు పలు మార్లు వినతిపత్రాలు పెట్టుకున్నారని వారు పేర్కొన్నారు. సెజ్ కు భూ సేకరణ చేయడానికి జిల్లా కలెక్టర్ రైతులకు తెలి యకుండా ఆర్లే చంద్రయ్య పెట భూముల్లో పర్యటించడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్లి చింతపాలెం గరుగుబిల్లి ప్రాంతాల్లో ఎస్ ఈ జెడ్ కు 1012 ఎకరాలు భూ కేటాయింపులు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.

602 మంది రైతుల నుండి 700 ఎకరాలు డిఫారం మెట్టు భూములు, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ (గ్రీన్ బెల్ట్ ) కు మొక్కల పెంపకం కోసం కేటాయించిన 300 ఎకరాలు, మొత్తం కలిపి 1200 ఎకరాలు పైగా ఎస్ ఈ జడ్ కోసం కేటాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అచ్చుతాపురం లో 9,500 పరవాడలో 2,500 ఎకారాలు భూములు ఎస్ ఈ జడ్ లకు కేటాయింపులు జరిగాయని కానీ అక్కడ పూర్తి స్థాయిలో కంపెనీల నిర్మాణం జరగ లేదన్నారు. కోద్దిపాటి నిర్మాణం జరిగిన కంపినిలు కూడా విదేశాల్లో నిషేదించినవే ప్రమాద కరమైన కంపెనీలను అక్కడకు తీసుకు వచ్చి నిర్మాణాలు చేసారని ఆరోపించారు.. దీని వలన అప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థాలను అక్కడ సముద్రంలోకి వదలి పెడుతు న్నారని మరి ఇక్కడ అదే ప్రమాద కరమైన కంపెనీలు తీసుకోస్తె వ్యర్థాలను ఎక్కడకు పంపిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. కోటపాడు దేవరాపల్లి చీడికాడ మాడుగుల రావికమతం రోలుగుంట నర్సిపట్నం వరకు ప్రజలు సెఫ్ జోన్ లో పోల్యూషన్ ప్రభావం లేకుండా ప్రసాంతంగా బ్రతుకు తున్నారని ఇప్పుడు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించి విషం చిమ్మే కంపెనీలు తీసుకువచ్చి ప్రజలు ప్రాణాలను పచ్చటి పంట పోలాలను నాశనం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని,తెలిపారు. భూములు కేటాయింపు జరగిన ప్పుడే ఏ కంపినీలు పెడాతారో ముందుగా రైతులకు తెలియ జేయాలని కోరారు. భూసేకరణకు రైతుల నుండి అనుమతి పొంది, వారి భూమితో పాటు వారి భూమి లోని చెట్లకు కూడా నష్టపరిహారం అందించిన తర్వాతే భూమిని ఎస్ ఈ జెడ్ కోసం కేటాయింపు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే చేబున్నారని తెలిపారు. ఎక్కడ భూసేకరణ జరిగిన 2013 భూసేకరణ చట్ట ప్రకారం అక్కడ అమలవు తుందని కోత్తగా చేప్పిన అవసరం లేదన్నారు ఎస్ ఈ జడ్ పేరుతో ప్రజలు జీవితాలను నాశనం చేసె ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇది నమ్మి రైతులు మోస పోవద్దని అన్నారు. జిల్లాలోని మాడుగుల నియోజక వర్గంలో అత్యధిక రిజర్వేయర్లు ఉన్నాయని అత్యదిక భూములు వ్యసాయానికి యోగ్యమైన భూములని అభూముల్లో పరిశ్రమలు పెట్టె కన్నా వ్యవసా యానికి అనుభంద మైన వాటిని ఎలా అబివృద్ధి చేయాలో అటువంటి వాటిని అబివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికే పరవాడ అచ్చుతాపురం ఎరియా సెజ్జల్ వలన జరిగే ప్రమాదాలు మోసాలు స్థానికులకు ఉపాధి ఇవ్వకుండా ఎలా మోసం చేస్తు న్నారో మనం చూస్తున్నా మని,తెలిపారు ఇక్కడ కూడా అదే పరిస్థితి ఎర్పడు తుందని అన్నారు రైతులు ఎట్టిపరిస్థితు ల్లోనూ భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో ఆర్ ఎ పాత్రుడు సిముసురు రాము ఇమంది శీవ ఇమందీ రాజు రుత్తల బైరాగి ముమ్వల మరిడి సిముసురు నూకాలు కోసూరి శ్రీను తాళ్ళమణి తాళ్ళ దేవి సిమురు లింగాలు దమ్ముురమణ బోళం సత్తబాబు బాబుతో పాటు అదిక సంఖ్యలో మహిళలు బాదిత రైతులు పల్గోన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత అత్యవసర వైద్య సేవలు.



జిల్లా కలెక్టర్ టి నిషాంతి

**పాడేరు ఏప్రిల్ 29 పెన్ సత్తా:** రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో సరికొత్త అత్యవసర చికిత్స పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ టి నిషాశీతి పేర్కొన్నారు. బుధవారం పీఎం రహత్ పథకం- రోడ్డు ప్రమాదం బాధితులకు అభయ హస్తం గోడ పత్రికను ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, వైద్య అధికారులు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పథకానికి సంబంధించిన ముఖ్య అంశాలు వివరించారు. అత్యవసర సహాయం ప్రమాదం జరిగిన వెంటనే తక్షణ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 112కు కాల్ చేయవచ్చని తెలిపారు.

ప్రమాద బాధితులకు 1.5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స అందించబడుతుందని తెలియజేశారు.

అల్లూరి సీతారామరాజు విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి మరియు నర్సీపట్నం జిల్లాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అనేక గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చేరిన మొదటి 7 రోజుల వరకు అత్యవసర చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తారని తెలిపారు. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు అవసరమైన అన్ని వైద్య సేవలు పథకంలో పర్యవేక్షించబడతాయిని పేర్కొన్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కోసం ప్రత్యేక 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్' సిద్ధంగా ఉంటాయినీ తెలియజేశారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడి, ఆసుపత్రిలో చేర్పించి, డిశ్చార్జ్ వరకు బాధ్యతగా చూసుకున్న వ్యక్తికి రూ. 25 వేలు వరకు నగదు బహుమతి అందించబడుతుందని తెలియజేశారు.


ప్రమాద సమయంలో సమయం వృధా చేయకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడాలని ప్రజలకు అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కే కృష్ణారావు, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డేవిడ్, ఎడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ టి ప్రతాప్, మాతా శిశు హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ టి నర్సింగరావు, డాక్టర్లు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పాదర్శకంగా సేవలు అందించేందుకు ఈ ఆఫీస్ లోనే కార్యక్రమం.

జిల్లా కలెక్టర్ నిషాంతి.టి

**పాడేరు పెన్ సత్తా:ఏప్రిల్ 29** ప్రభుత్వ శాఖలు 100% లక్ష్యాల సాధనకు మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి కార్యక్రమాలన్నీ ఈ ఆఫీసులోనే నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ఈ ఆఫీస్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.



?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమమన్నారు. నిర్వహించిన శిక్షణల వల్ల శాఖల పనితీరులో ఎంత మార్పు వచ్చిందనే అంశంపై అధికారులతో ముఖాముఖి చర్చించారు. ఈ ఆఫీసులో కార్యక్రమాలు

?శిక్షణ తర్వాత శాఖల పనితీరు 100 శాతం మెరుగుపడాలన్నారు. కీలక శాఖల అధికారులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు మరింత వేగంగా చేర్చాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు తమ వంతు కృషిని నిరంతరం కొనసాగించాలని, లక్ష్యాల సాధనలో వెనకడుగు వేయకూడదని సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఒక విభాగం బాధ్యతగా పనిచేస్తున్నప్పుడు వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యతని, అందరూ సమన్వయంతో పనిచేసినప్పుడే జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.

సమయ పాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చన్నారు. వచ్చే నెలలో మరొక రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉంటుందని, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకొవాలన్నారు. ఈ ఆఫీసులో సందేహాలు ఉంటే శిక్షకులను సంప్రదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎడిషనల్ జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి కే శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ కె సలీం, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ రాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, జూనియర్ అసిస్టెంట్ లో సీనియర్ అసిస్టెంట్లు, సూపర్ ఇండియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం ఎస్సీ కాలనీలో సంకల్ప కార్యక్రమం జరిగింది.




**నాతవరం పెన్ సత్తా:** నాతవరం ఎస్సీ కాలనీలో బుధవారం సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. స్దానిక ఎస్ఐ తారకేశ్వరరావు ఆద్వర్యంలో

ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు మరియు బాలల భద్రత. సైబర్ నేరాలు. హెల్ప్ లైన్ వినియోగం. సోషల్ మీడియా దుర్వినియోగం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం అయినది. అలాగే యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు మరియు యువత పాల్గొన్నారు

## నాతవరంలో స్వచ్ఛ పదం కార్యక్రమం.




**నాతవరం పెన్ సత్తా:** నాతవరం మండలంలో స్వచ్ఛ పథం కార్యక్రమం

బుధవారం నిర్వహించారు. నాతవరం నుండి ఏ కే అగ్రహారం వరకు రెండున్నర కిలోమీటర్లు రోడ్డు మొత్తాన్ని ఇరుపక్కల పూర్తిగా శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న వైడిపేట, వలసంపేట, డి ఎర్రవరం, గుమ్మడికొండ, మాధవనగరం,చమ్మ చింత నాతవరం గ్రామపంచాయతీల నుండి సుమారు 30 మంది క్లాత్ మిత్రాలు సహకారంతో స్వచ్ఛపదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యమ్. శ్రీను వాసు,డిప్యూటీ ఎంపీడీవో కె.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, మాజీ పిఏసియస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి, మండల మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు, పినిరెడ్డి పండు,సామర్ల రామారావు,పినిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యం.

**కొంగరకలాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన "గిరిదర్శక్" కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:**,కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల ను ప్రత్యేక దృష్టి ఉన్న జిల్లాలుగా గుర్తించడం జరిగింది. గతంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పుడు నివసించే యువతకు ఉపాధి అవకాశాల ను కల్పించడమే లక్ష్యంగా మంగళవారం కొంగరకళాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గిరిదర్శక్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని వంటి ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణను ఇప్పించి ఇట్టి పర్యాటక స్థలాలలో వారిని నియమించే కార్యక్రమమే ఈ గిరిదర్శక్.

మొదటి విడుతలో భాగంగా పదిమంది యువకుల ను గుర్తించి వారికి 21 నుండి 28 రోజుల పాటు జిల్లాలోని ఆయా ప్రదేశాల గురించి అవగాహన, మాట్లాడే తీరు,ప్రకృతి మరియు వన్యప్రాణుల గురించి జ్ఞానం,ప్రథమ చికిత్స వంటి విషయాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.అటవీ,దేవాదాయ పర్యాటక, గిరిజనాభివృద్ధి శాఖలతో సమన్వయంతో పోలీసు శాఖ ఈ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడే నైపుణ్యం,ఆత్మవిశ్వాసం,స్థానిక జ్ఞానం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి తదుపరి సరైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు.శిక్షణ పొందిన అభ్యర్థులకు వేతనాన్ని కల్పిస్తూ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాల్లో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇప్పటివరకు అభివృద్ధికి దూరంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ఉంది.వినూత్నంగా చేపడుతున్న ఈ "గిరిదర్శక్" కార్యక్రమం ద్వారా ఎంతోమంది గిరిజన యువతకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని ఎస్పీ ఆకాంక్షించారు.

# సింగరేణి ఉద్యోగులకు కోటి ఇరవై లక్షల ప్రమాద బీమా..

- సహజ మరణానికి కూడా రూ.10 లక్షల ఉచిత బీమా...
- చెల్లింపునకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తో సింగరేణి ఒప్పందం...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:**సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇన్సూరెన్స్ పథకానికి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారితో బుధవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం లో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులకు కోటి ఇరవై లక్షల ప్రమాద బీమాతో పాటు సహజ మరణానికి కూడా టర్మ్ ఇన్సూరెన్స్ పథకం కింద పది లక్షల రూపాయల బీమా సొమ్మును చెల్లించడం జరుగుతుంది.సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్ ఫైనాన్సు గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు ఈ కొత్త ఒప్పందం జరిగినది. అంతేకాకుండా శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగులకు మరికొన్ని మంచి రాయితీలను ఈ ఒప్పందంలో పొందుపరిచారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఏ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో ఖాతాలు కలిగిఉండి, తమ ఖాతాలను శాలరీ ఎకౌంటుగా మార్చుకున్న వారికి ప్రమాద బీమా పథకంతో పాటు సహజ మరణం బీమా పథకం కూడా అమల్లోకి వస్తుందన్నారు. ఉద్యోగులందరూ చిరకాలం ఆయురారోగ్యాలతో తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సుఖసంతోషాలతో ఉండాలి అనేదే కంపెనీ ఉద్దేశమని అయితే అనుకోని ఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలవడం కోసం ఇటువంటి బీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ ఏ సిఎస్ఆర్ కిరణ్ కుమార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్ రిషికేశ్ రంజన్ కుమార్ లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ ఏ ఆర్సి ఏజేఎం మురళీధర్ రావు, జిఎం(ఎఫ్ఏఏ) ఎన్.చక్రవర్తి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు,బి.శివకేశవ రావు,ముకుంద సత్యనారాయణ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్ రిషికేశ్ రంజన్ కుమార్,చీఫ్ మేనేజర్ఎం.ప్రసాదరావు, బ్రాంచ్ మేనేజర్ పి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలి - రేగా





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.త్వరలో జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాను. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయుటకు నాయకులు, కార్యకర్తలు నడుం బిగించవలసిందిగా మిమ్ములను కోరుచున్నాను. తక్షణమే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని ప్రతీ గ్రామ పంచాయతీ లో జెండాదిమ్మెలకు గులాబీరంగు వేసి దిమ్మెలపై బి ఆర్ ఎస్ పార్టీ స్లొగన్స్ రాయించి, జెండా దిమ్మలను రెడీ చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమాలలో అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, టిబి జీ కె యస్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పి ఏ సీ ఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భాగస్వాములై ఈ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయవలసిందిగా రేగా కాంతారావు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ప్రకటన లో తెలియజేసినారు...

# ప్రధానా రహదారి లో వెలగని వీధి లైట్లు.

**మండల కేంద్రంలో నిర్లక్ష్యం గా పంచాయితీ అధికారి.**

**చింతకాని పెన్ సత్తా: ప్రతినిధి.**చింతకాని:–చింతకాని మండల కేంద్రంలోని ప్రధాన రహదారి లో గత నెల రోజులుగా వెలగని వీధి లైట్లు.మండల కేంద్రం నుండి కొణిజర్ల వైపు వెళ్లే ప్రధాన రహదారి రోడ్ నిర్మాణం కోసం నెల రోజుల క్రితం పాత స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు.అ క్రమంలో వీధి లైట్లు తొలగించి కొత్త స్తంభాల పై నూతనంగా వీధి లైట్లు ఏర్పాటు చెయ్య కుండా గాలికి వదిలేశారు.కొంత దూరం రోడ్డు నిర్మాణం పూర్తి చేసి వాహనాలకు అనుమతి ఇచ్చారు సి సి రోడ్డు కావడం తో బురద లో వాహనాలు తిరుగుతున్నాయి రాత్రి సమయంలో వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారు అసలే రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయి రాత్రి సమయంలో వయసు పై బడిన వారు కాలినడకన వెళ్లే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు.రోడ్డు నిర్మాణ పనులు మూడు నెలల పాటు జరిగే పరిస్థితి ఉన్న సమయంలో ఇలా ప్రధాన రహదారిపై లైట్ల విషయంలో గ్రామ పంచాయతీ అధికారి నిర్లక్ష్యం వీడి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన పెబ్బేరు విద్యార్థులు





**పెబ్బేరు పెన్ సత్తా:** తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరులో బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో రికార్డ్ సృష్టించారు. ఈ సంవత్సరం 96 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో రాయగా 96 మంది ఉత్తీర్ణులయ్యారు.పూరు హర్షిత 577 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్ ను సాధించారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు. మెహనాజ్ 535 మార్కులు పూరు భార్గవి 534 మార్కులు

బి.శ్రీజ 531 మార్కులు

జి హర్షిత 529 మార్కులు కె.పూజ 528 మార్కులు,

బి హర్షిత 525 మార్కులు, బి కావ్యామృత 520 మార్కులు సుమేరా తస్లీమ్ 514 మార్కులు సాధించారు. బి హర్షిత ఇంగ్లీషులో 100కు 100 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 100% ఫలితాలతో అత్యధికంగా 577 మార్కులు సాధించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ ఫలితాలను సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్లో అనుష 563, హైమావతి 559, వైష్ణవి 552, సుస్మిత 552, వడ్ల శ్లోకం 552, సదుర్ల హర్షిత 551, పెబ్బేరు కస్తూరిబా స్కూల్లో అంకిత 532, రేఖ 527, శ్రావణి 524, భార్గవి 520, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో జయ కుమార్ 543,చరణ్ కృష్ణ 507,మురళి 500 ఇంతకుముందు కంటే ఈసారి మంచి రిజల్ట్ సాధించామని స్కూల్లో ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

# పది ఫలితాలలో "లిటిల్ ఫ్లవర్స్" విద్యార్థుల ప్రభంజనం.......!

**గత రికార్డులను తిరగరాసిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:** పరీక్షలు ఏదైనా ఫలితాలు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలవే అని మరోసారి రుజువైంది. బుధవారం ఎస్ఎస్సి బోర్డు విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలోనూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని విద్యార్థులు కనివిని ఎరగని మార్కులతో సంచలనం సృష్టించి ఆల్ టైం రికార్డును నెలకొల్పారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎం రక్షిత 559/600 కోట మోహిత్ కుమార్ 549/600 బిట్ల శరణ్య 533/600 ఎడ్ల శ్రీ కారుణ్య 531/600 రేపాక శివ రామ హరీష్ 527/600 కొండిశెట్టి కోదండ రామ్ చరణ్ ?526/600 మార్కులు సాధించడంతోపాటు 500 పైగా 12 మంది విద్యార్థులు మార్కులు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు స్థాపించిన నాటి నుండి ఫలితాలలో అగ్రస్థానంలో నిలవడం కొనసాగుతుందని అన్నారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు అర్థమయ్యే సరళమైన పద్ధతులలో విద్యను అందించడం లిటిల్ ఫ్లవర్స్ కి సొంతమని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో విద్యను అందించిన తో పాటు ప్రతి వారం ప్రతినెల వీక్లీ మంత్లీ టెస్టను నిర్వహించి విద్యార్థులలో దాగి ఉన్న పరీక్ష భయాన్ని పోగొట్టడంలో సఫలీకృతమయ్యామని అన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. ఈ ఫలితాలు తమపై ఉంచిన బాధ్యతను మరింతగా పెంచాయని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు సమిష్టిగా ప్రణాళికను రూపొందిస్తామని హామీ ఇచ్చారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో విద్యతోపాటు క్రీడా సాంస్కృతిక సేవా రంగంలో కూడా కావలసిన శిక్షణను అందిస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో సాధారణ ఫీజులకే పట్టణంలోని తాతగుడి సెంటర్లో ఉన్నటువంటి లిటిల్ ఫ్లవర్స్ క్యాంపస్ లో అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరడ జెడ్పి పాఠశాల టాపర్ గా గొర్రెముచ్చు అపర్ణ



**చింతకాని పెన్ సత్తా: ప్రతినిధి.**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చింతకాని మండల పరిధిని నేరడ గ్రామానికి చెందిన గొర్రెముచ్చు అపర్ణ ఏవంగేలిన్ గ్రేస్ (తండ్రి జాన్ మార్క్) 538/600 మార్కులు సాధించి నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో .మొదటి స్థానంలో..
నిలిచింది. మరియు కె.సాయి ఉదయ్ 515/600, రెండో స్థానం, యస్ శివకుమార్ 495/600. మూడో స్థానం గా ఉత్తీర్ణ సాధించారు. (పాస్ అయిన) విద్యార్థినీ, విద్యార్థులను అందర్నీ ఈ సందర్భంగా.. పాఠశాల యాజమాన్యం, గ్రామ ప్రజలు, పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు.



**వలిగొండ మండలం, పెన్ సత్తా:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ల గూడెం గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి(నాభిశిల) పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

భక్తులు బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహోమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోటే జంగమ్మ లింగస్వామి ఉప సర్పంచ్ కాలే హేమలత పరమేష్ మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం మాజీ ఎంపీటీసీలు మోటే నరసింహ ఉద్దగిరి భాస్కర్ గ్రామ నాయకులు పరంధాములు బుచ్చయ్య మస్కు నరసింహ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్ వెల్పే పాండు ఉద్దగిరి శంకరయ్య కోరబోని రాజయ్య గొలనుకొండ స్వామి గోలకొండ అశోక్,వార్డు మెంబర్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు మరియు సర్పంచులు



**చింతకాని పెన్ సత్తా:ప్రతినిధి.**పాతర్లపాడు గ్రామ సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి ఆధ్వర్యంలో చింతకాని తాసిల్దార్ (వీ=రా) కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న పంట కాటాలు (తూకం) వేసినప్పటికీ, బస్తాలను తరలించడానికి లారీలు లేక అవి అక్కడే ఉండిపోయాయి. దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే లారీలను ఏర్పాటు చేసి ఆ బస్తాలను తరలించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో చింతకాని మండల రైతు సంఘం నాయకులు చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ కూరపాటి కిషోర్ పాతర్లపాడు గ్రామ రైతు సోదరులు తుదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి -- అధికారులకు ఆదేశాలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:ఏప్రిల్ 29,**అన్నపరెడ్డి మండలం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత బుధవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడాని కి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.

రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.

అనంతరం పెంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును
తనిఖీలు తాసిల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

### నాగులవంచ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం.



**చింతకాని పెన్ సత్తా:ప్రతినిధి.**చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు
టిబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా క్షయ అధికారి సూచనల ప్రకారం
చింతకాని మండల వైద్యాధికారి అల్తాఫ్ ఆధ్వర్యంలో క్షయ టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా
డిజిటల్ హ్యాండిల్ శ-=ఘఎ ?? లు
నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం మొత్తము 68 మందికి అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు ఎక్స్రేలు తీయనైనది. అదేవిధంగా తెమ్మడ పరీక్షలు కూడా నిర్వహించనైనది . మిగిలిన వారికి చిరు వ్యాధులకు చికిత్స చేసి మందులు ఇవ్వనైనది.క్షయ వ్యాధి పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ మన నాగులంచ గ్రామపంచాయతీని
టిబి రహిత గ్రామ పంచాయతీ గా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఉప సర్పంచ్ శరత్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా తక్కువ టైంలో వ్యాధి నయమవుతుందనిదీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జనూ వీరేందర్, సూపర్వైజర్ కృష్ణారావు,టిబి సూపర్వైజర్ ఇమామ్, మహేష్, కృష్ణవేణి,వెంకట్, గంటయ్య, పిడిఎఫ్ వేణుమాధవ్, సిస్టర్స్ లలిత నర్సమ్మ, ఆశలు చిన్న కవిత, పెద్ద కవిత, ఉమా ,నాగేంద్ర, సుజాత, రేణుక కుమారి సరస్వతి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు -- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:**అనుపురెడ్డిపల్లి మండలం పెంట్ల గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 46 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 13 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పెంట్ల గ్రామంలో తాటి లక్ష్మి లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారుతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీ ఓ షబానా, అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి 100% పాస్ అయిన గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్...

**విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ఐటిడిఏ పిఓ బి. రాహుల్..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:**గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్ లో నడపబడుతున్న పాఠశాలల విద్యార్థిని , విద్యార్థుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రీజియన్ లోని టి టి డబ్ల్యు యు ఆర్ జె సి భద్రాచలం, సుదిమళ్ళ, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి ,కొత్తగూడెం ,వైరా కళాశాలలో 446 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 434 మంది పాసయ్యారని, 12 మంది ఫెయిలయ్యారని, 100.00% వచ్చిందని, టి టి డబ్ల్యు యు ఆర్ జె సి దమ్మపేట, కే ఎస్ డి సైట్ ,గుండాల, ఎస్ఓఈ ఖమ్మం, టి టి డబ్ల్యు యు ఆర్ జె సి సింగరేణి, తిరుమలయపాలెం కళాశాలలో బాలురు 413 మంది పరీక్షలు రాయగా 411 మంది పాసయ్యారని, 02 ఇద్దరు ఫెయిల్ అయ్యారని, 100.00 పర్సంటేజ్ వచ్చిందని, గ్రాండ్ టోటల్ బాలురు బాలికలు కలిపి 859 మంది పరీక్షలు రాయగా 845 మంది పాసయ్యారని, 14 మంది ఫెయిలయ్యారని ,98.37% పర్సంటేజ్ వచ్చిందని ఆయన తెలుపుతూ, యు ఆర్ జె సి బాలికలు వైరా, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలురు దమ్మపేట, యు ఆర్ జె సి బాలురు సింగరేణి, యు ఆర్ జె సి బాలురు తిరుమలేయపాలెం, ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం పాఠశాలలు 100% పర్సంటేజ్ వచ్చిందని, ఎస్ ఓ ఈ ఖమ్మం సిద్ధం రానా 583 మార్కులు, మని తేజ 579 మార్కులు, గణేష్ 574 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు వైరా ధారావత్ త్ దేశ్విక శ్రీ 567 మార్కులు, దుగ్గిరాల అలేఖ్య 564 మార్కులు, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలికలు భద్రాచలం మేఘన 556 మార్కులు, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలికలు సుదిమల్ల కీర్తన 556 మార్కులతో పాసయ్యారని, ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు అత్యుత్తమ మార్కులు సాధించిన ఇన్స్టిట్యూషన్ ప్రిన్సిపాల్ అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రైతుముంగిట 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెనగడపలో ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:,**కొత్తగూడెం నియోజకవర్గానికి ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, రైతుల కష్టాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామని, అందుబాటులోకి వచ్చిన ఈ 22 కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో నూతనంగా మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ. రైతుల కష్టాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలను మంజూరు చేయించామని తెలిపారు. అధికారులు, ఐకేపి సిబ్బంది కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా తూకం విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు, తేమపేరు తో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సరిపడ గోనె సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజ ఐకేపీ ద్వారా కొనుగోలు జరుగుతుందని, దళారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోరారు. కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం విక్రయించిన అనంతరం రైతుల ఖాతాల్లోకి సకాలం లో నిధులు జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతు పక్షపాతిగా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో శుభాషిణి, తహసీల్దార్ నాగరాజు, సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ గోరె బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నాయకులు నీడలా సుధాకర్, కుంచం కుమార్, కట్ట సత్యనారాయణ, మేఘనాధం, తాజుద్దీన్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వేతన ఒప్పందం కోసం హోరెత్తిన కార్మికుల నిరసన ర్యాలీ’



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:,ఏప్రిల్ 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి కర్మాగారంలో జరగబోవు 14వ వేతన ఒప్పందం మెరుగైన వైతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ మిత్ర పక్షాల ఆధ్వర్యంలో కార్మికులు ఐ టి సి ఏటీఎం చౌరస్తా సెంటర్ నుండి ఏడియం బ్లాక్ వరకు మెరుగైన వేతన ఒప్పందం సాధనే లక్ష్యంగా భారీ నిరసన ర్యాలీ చేపట్టారు 14 వ వేతన ఒప్పందం 22000 ప్యాకేజీ మరియు పూర్తి మెడికల్ అనే ప్రధాన డిమాండ్లతో కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8:00 గంటలకు జనరల్ షిఫ్ట్ కార్మికులతో కలిసి ఏటీఎం సెంటర్ వద్ద ర్యాలీ ప్రారంభమై ఏడిఎం బ్లాక్ వరకు కార్మికులు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.కార్మికులు అందరూ ఏకతాటిపైకి వచ్చి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి. అధ్యక్షులు గొనె రామారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికుడికి న్యాయం జరగాలని, మెరుగైన వేతనం పొందడం కార్మికుల ప్రాథమిక హక్కు అని ఉద్ఘాటించారు. కార్మిక ఐక్యతే మన బలమని, వేతన ఒప్పందం డిమాండ్లు అయ్యే వరకు పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. రేపటితో నేల పూర్తవుతుందని కొత్త జీతంతో ఏప్రిల్ నెల వేతనం చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు ఎటువంటి సమాచారం చెప్పకుండా యాజమాన్యం మరియు ఆర్ యు కార్మికుల్ని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు ధ్వజమెత్తారు అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యాజమాన్య అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేనేజ్మెంట్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## అకాల వడగండ్ల వర్షం రైతుల బతుకు ఆగం

**ఆత్మకూరు బిజెపి మండల శాఖ రైతన్నకు అండగా భరోసా**

**ఆత్మకూరు యం పెన్ సత్తా:** నిన్న ఆత్మకూరు మండలంలోని పారుపల్లి పల్లెపాడు గ్రామాలలో అతి విపరీతంగా వడగండ్ల వాన కురువడం వల్ల భారీగా నష్టపోయిన రైతంగం వారికి రైతులకు భరోసా ధైర్యం కల్పించడానికి నేడు పల్లెపాడు పారుపల్లి గ్రామాలలో రైతులను పరామర్శిస్తూ ప్రభుత్వం పంట నష్టాన్ని చెల్లించాలని నష్టపోయిన ఎకరానికి రైతుకు ఓరి మామిడి రైతులకు ఎకరాకు 50 వేలు చొప్పున చెల్లించాలని తడిసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది ఆ సమయంలో పరిశీలనకు వచ్చిన ఆర్డీవో గారు వారికి హామీ ఇస్తూ ప్రతి నష్టపోయిన రైతు సమాచారం సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అక్కడే ఆర్డీవో గారు ధాన్యం కొనుగోలు కేంద్రానిర్వాకులతోటి మరియు లారీ ట్రాన్స్పోర్ట్ యజమాన్యంతోటి రైస్ మిల్లర్లతో మాట్లాడి రేపటినుండి ప్రతి సెంటర్కు రెండు లారీలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి



గజల్ మధు మండల కార్యదర్శి బూడిద నరసింహ పల్లెపాడు అధ్యక్షులు శెట్టి పెల్లి కుమార్ రాగటి సురేందర్ స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ సర్పంచ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో ఈ 10 తప్పులు చేస్తున్నారా..? లాభాలు కష్టమే..!




మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ పెట్టుబడి అనేది ఒక అద్భుతమైన ప్రయాణం. క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేస్తే కోటీశ్వరులు అయిపోవచ్చు అనే మాట నిజమే. అయితే ఆ ప్రయాణంలో మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు మనల్ని లక్ష్యానికి దూరం చేస్తుంటాయని చాలా మంది ఇన్వెస్టర్లకు అస్సలు తెలియదు. చాలా మంది ఇన్వెస్టర్లు ఉత్సాహంగా ఎస్ఐపీలు మొదలుపెట్టి.. మధ్యలో కొన్ని తప్పులు చేసి చేతులు కాల్చుకుంటారు. మీరు కూడా ఆ జాబితాలో ఉండకూడదంటే.. చేయకూడని 10 తప్పుల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**1. మార్కెట్ పడిపోగానే ఎస్ఐపీ ఆపేయడం:**
మార్కెట్లు నష్టాల్లో ఉన్నప్పుడు చాలా మంది భయపడి ఎస్ఐపీలు ఆపేస్తారు. నిజానికి మార్కెట్ పడిపోయినప్పుడే ఎక్కువ యూనిట్లు తక్కువ ధరకు వస్తాయి. అప్పుడే ఇన్వెస్ట్ చేస్తేనే కాంపౌండింగ్ మ్యాజిక్ వర్కవుట్ అవుతుంది.

**2. టాప్-అప్ చేయకపోవడం:**
ఏళ్ల తరబడి ఒకే అమౌంట్‌తో ఎస్ఐపీ కొనసాగించడం తప్పు. మీ జీతం పెరిగిన ప్రతిసారీ ఎస్ఐపీ మొత్తాన్ని కూడా 'స్టెప్-అప్' పద్ధతిలో పెంచుకుంటూ పోవాలి. అప్పుడే ద్రవ్యోల్బణాన్ని తట్టుకుని పెద్ద మొత్తాన్ని పోగు చేయగలరు.

**3. నిన్నటి విజేతల వెంట పడటం:**
గతేడాది ఏ ఫండ్ ఎక్కువ రిటర్న్స్ ఇచ్చిందో చూసి అందులో ఇన్వెస్ట్ చేయడం పెద్ద పొరపాటు. మార్కెట్ సైకిల్ మారుతూ ఉంటుంది. ఫండ్ మేనేజ్మెంట్ నాణ్యత, పనితీరు చూసి మాత్రమే ఫండ్ ఎంచుకోవాలి.

**4. లక్ష్యం లేకుండా పెట్టుబడి:**
పిల్లల చదువు, పెళ్లి, రిటైర్మెంట్.. ఇలా ఒక గోల్ లేకుండా ఇన్వెస్ట్ చేస్తే ఎంత డబ్బు అవసరమో తెలియదు. దీనివల్ల మధ్యలోనే డబ్బులు డ్రా చేసే ప్రమాదం ఉంది.

**5. అతిగా డైవర్సిఫికేషన్:**
ఒకేసారి 20-30 ఫండ్లలో ఇన్వెస్ట్ చేయడం వల్ల లాభం కంటే గందరగోళమే ఎక్కువ. మీ పోర్ట్‌ఫోలియోలో 5 నుంచి 10 మంచి ఫండ్లు ఉంటే సరిపోతుంది.

**6. అసెట్ అలోకేషన్ మర్చిపోవడం:**
డబ్బు మొత్తం కేవలం ఈక్విటీలోనే పెట్టకూడదు. మీ వయస్సు, రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి ఈక్విటీ, డెట్, గోల్డ్ వంటి విభాగాల్లో పెట్టుబడులను సర్దుబాటు చేయాలి.

**7. ఇన్వెస్ట్ అండ్ ఫర్గెట్ ధోరణి:**
ఎస్ఐపీ పెట్టేసి మర్చిపోకూడదు. కనీసం ఏడాదికి ఒకసారి మీ ఫండ్ పనితీరును సమీక్షించాలి. బెంచ్‌మార్క్ కంటే తక్కువ రిటర్న్స్ ఇచ్చే ఫండ్లను మార్చుకోవాలి.

**8. ఎమోషన్స్‌కు లోబడటం:**
మార్కెట్ పెరిగినప్పుడు అత్యాశ, తగ్గినప్పుడు భయం పనికిరావు. ఎమోషన్స్‌తో కాకుండా క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేయాలి.

9. ఎమర్జెన్సీ ఫండ్ లేకపోవడం:
కనీసం 6 నెలల అవసరాలకు సరిపడా ఎమర్జెన్సీ ఫండ్ లేకుండా ఇన్వెస్ట్ చేయడం రిస్క్. ఏదైనా ఆపద వస్తే అప్పటికప్పుడు ఎస్ఐపీ డబ్బులు తీయాల్సి వస్తుంది. దీనివల్ల లాంగ్ టర్మ్ గోల్స్ దెబ్బతింటాయి.

10. అసాధ్యమైన రిటర్న్స్ ఆశించడం:
స్టాక్ మార్కెట్ అంటే లాటరీ కాదు. దీర్ఘకాలంలో ఈక్విటీ ఫండ్ల నుంచి 10-12% రిటర్న్స్ ఆశించడం రియాలిటీ. అంతకు మించి భారీ రిటర్న్స్ ఊహించి ఎక్కువ రిస్క్ తీసుకోవడం కొన్నిసార్లు నిరాశకు గురి చేస్తుందని మర్చిపోవద్దు ఇన్వెస్టర్స్.

సిప్ అనేది సంపద సృష్టించే ఒక శక్తివంతమైన పెట్టుబడి మార్గం. అయితే దీని విజయం మార్కెట్ టైమింగ్ మీద కంటే మీ ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది. పైన చెప్పిన తప్పులను సరిదిద్దుకుంటే ఆర్థిక భవిష్యత్తు లాభాల మయమే.

## 90 రోజుల్లో రూ.2 లక్షలు తగ్గిన కిలో వెండి.. ఇప్పుడు కొనొచ్చా? ఆగితే బెటరా?




వెండి కొనాలనుకుంటున్నారా? అయితే ఈ వార్త మీ కోసమే. గత కొన్ని నెలలుగా ఆకాశమే హద్దుగా విహరించిన వెండి ధరలు ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాయి. కేవలం మూడు నెలల వ్యవధిలోనే వెండి ధర ఏకంగా 45 శాతం పతనమై ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కిలో వెండిపై రేటు రూ.లక్షా 87వేల వరకు తగ్గడం మార్కెట్ చరిత్రలో ఒక భారీ కుదుపుగా నిలిచింది.

ఈ ఏడాది జనవరి 29న కిలో వెండి ధర రికార్డు స్థాయిలో రూ.4లక్ష 39వేల 331కి చేరింది. అయితే ప్రస్తుతం రూ.2లక్షల 50వేల వద్ద తచ్చాడుతోంది. గ్లోబల్ మార్కెట్‌లో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు, డాలర్ విలువ పెరగడం, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లపై సందిగ్ధత వెండి ధరలను తగ్గించేశాయి. ఏప్రిల్ నెలలోనే ధరల్లో రూ. 25వేల వరకు హెచ్చుతగ్గులు కనిపించాయంటే మార్కెట్ ఎంత ఓలటైల్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**మరి ఇప్పుడు వెండి కొనడం మంచిదేనా?**
సిల్వర్ ప్రస్తుతం ఒక కరెక్షన్ దశలో ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టినప్పుడు వెండి తన సేఫ్ హెవెన్ హోదాను కోల్పోయి ధరలు తగ్గుతాయి. దీర్ఘకాలికంగా చూస్తే వెండికి మంచి భవిష్యత్తు ఉందని నిపుణులు చెబుతున్నారు. 2026 నాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఒక ఔన్సు ధర 85 నుంచి 100 డాలర్ల వరకు చేరుకోవచ్చని అంచనా.

**ఇన్వెస్టర్లు ఏం చేయాలి?**
మీరు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటే.. ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉంది కాబట్టి మరికొంత కాలం వేచి చూడటం మంచిది అంటున్నారు నిపుణులు. వెండి ధర కిలో రూ.2లక్ష 25వేల స్థాయిని తాకే అవకాశం ఉందని అగ్‌మాంట్ బులియన్ నివేదిక చెబుతోంది. ఒకవేళ మీరు ఇన్వెస్ట్ చేయాలనుకుంటే ఫిజికల్ సిల్వర్ తో పాటు సిల్వర్ ఈటీఎఫ్‌లు, సిల్వర్ ఎస్ఐపీలు వంటి ఆధునిక పెట్టుబడి మార్గాలను ఎంచుకోవచ్చని చెబుతున్నారు.

వెండి ధరలు ప్రస్తుతం అస్థిరంగా ఉన్నాయి. పారిశ్రామికంగా సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలకు వెండికి డిమాండ్ పెరుగుతున్నందున, ధరలు కనిష్ట స్థాయికి చేరినప్పుడు 'స్మార్ట్ ఇన్వెస్టర్లు' కొనుగోళ్లు ప్రారంభించడం మంచిది. ప్రస్తుతానికి మాత్రం ఆచి తూచి అడుగు వేయడం మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వామ్మో ఇలా ఉన్నావేంట్రా..! ఉద్యోగం ఇవ్వని కంపెనీలు సర్వనాశనం అవ్వాలని పూజలా..?



ఉద్యోగం కోసం అప్లై చేసి, ఇంటర్వ్యూలు ఇచ్చి.. ఆ తర్వాత కంపెనీ నుంచి ఎలాంటి రిప్లై రాకపోతే ఆ బాధ మాటల్లో చెప్పలేనిది. ఆ నిరీక్షణలో ఉండే నరకం, ఫోన్ నోటిఫికేషన్ వచ్చిన ప్రతిసారీ కలిగే ఆశ.. తీరా చూస్తే అది కంపెనీ మెయిల్ కాదని తెలిసినప్పుడు కలిగే నిరాశ. రిజెక్ట్ చేసినా పర్లేదు కానీ, కనీసం సమాధానం కూడా ఇవ్వరా? అని పిచ్చ కోపం వస్తుంది చాలా మంది యువతకు. సరిగ్గా ఇలాంటి ఫ్రస్ట్రేషన్‌లో ఉన్న ఒక కుర్రాడు.. తనను పట్టించుకోని కంపెనీలపై పగ తీర్చుకోవడానికి ఏకంగా క్షుద్ర పూజలు చేయించటం ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

హాంగ్‌కాంగ్‌లో పర్యటిస్తున్న కంటెంట్ క్రియేటర్ షో దివాన్.. చేసిన ఈ వెరైటీ పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాబ్ మార్కెట్ దారుణంగా ఉందని, అప్లై చేసినా రిప్లై ఇవ్వని కంపెనీలన్నింటినీ శపించడానికి అతను దాదాపు రూ.470 ఖర్చు చేయటం వినటానికి నవ్వొస్తున్నా దాని వెనుక అతని ఫ్రస్టేషన్ క్లియర్ గా కనిపిస్తోంది.

**ఏమిటీ వింత ఆచారం?**
హాంగ్‌కాంగ్‌లోని కాజ్‌వే బే ప్రాంతంలో ఒక వంతెన కింద 'విలన్ హిట్టింగ్' అనే పురాతన ఆచారం ఒకటి ఉంది. దీన్ని స్థానికంగా 'దా సియు యాన్' అని పిలుస్తారు. అక్కడ కొందరు వృద్ధ మహిళలు కూర్చుని.. మనకు నచ్చని వ్యక్తులు లేదా మనల్ని ఇబ్బంది పెట్టే సమస్యల నుంచి విముక్తి కలిగిస్తామంటూ ఈ పూజలు చేస్తుంటారు.

**చెప్పుతో కొట్టి.. శాపం పెట్టి**
ఈ ఆచారంలో భాగంగా.. మనకు ఇబ్బంది కలిగిస్తున్న వ్యక్తి పేరునో లేదా సమస్యను ఒక కాగితపు బొమ్మపై రాస్తారు. ఆ తర్వాత అగరబత్తులు వెలిగించి దేవుడిని ప్రార్థిస్తూ.. ఆ కాగితాన్ని చెప్పుతో పదే పదే కొడతారు. ఇలా చేయడం వల్ల నెగటివ్ ఎనర్జీ పోతుందని, శత్రువుల ప్రభావం తగ్గుతుందని అక్కడి వారి నమ్మకం. దివాన్ కూడా తనను ఇగ్నోర్ చేసిన కంపెనీల పేర్లను చెప్పి.. ఆ ఆంటీల ద్వారా వాటికి శాపనార్థాలు పెట్టించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**నెటిజన్ల రియాక్షన్:**
ఈ వీడియో చూసిన కొందరు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఒకరు తనను రిజెక్ట్ చేసిన కంపెనీల లిస్ట్ 300 అని, తాను కూడా అక్కడికి రావాల్సిందే అని కామెంట్ చేయగా.. ఆన్లైన్‌లో శపించే సౌకర్యం ఏమైనా ఉందా? అని మరొకరు సరదాగా వీడియో కింద పోస్ట్ పెట్టారు. కొందరైతే దీని కోసం ఇంటర్నేషనల్ ఫ్లైట్ టికెట్ కొనేకంటే.. ఆ 5 డాలర్లు నాకిస్తే నేనే స్వయంగా గట్టిగా తిడతా అంటూ జోకులు పేల్చుతున్నారు.

ఇది కేవలం ఒక మూఢనమ్మకం మాత్రమే కాదు, మనసులోని ఒత్తిడిని, కోపాన్ని బయటకు పంపే ఒక మార్గం అని మరి కొందరు అంటున్నారు. మొత్తానికి రిప్లై ఇవ్వని కంపెనీలపై ఆ కుర్రాడు తీర్చుకున్న ఈ వెరైటీ పగ.. ఉద్యోగ వేటలో ఉన్న లక్షలాది మంది యువతకు ఒక రకమైన సంతృప్తిని ఇస్తోంది.

# గూగుల్, ఫేస్‌బుక్‌లకు ఆస్ట్రేలియా షాక్.. జర్నలిజం బతికించేందుకు కొత్త పన్ను వసూళ్లు..




ఆస్ట్రేలియా ప్రభుత్వం టెక్ దిగ్గజాలకు ఊహించని షాక్ ఇచ్చింది. గూగుల్, మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి అంతర్జాతీయ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు.. జర్నలిస్టులు కష్టపడి రాసిన వార్తలను వాడుకుంటూ లాభాలు గడించడంపై ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సర్కార్ సీరియస్ అయింది. వార్తా సంస్థలకు డబ్బులు చెల్లించకపోతే భారీగా పన్ను కట్టాల్సిందేనంటూ కొత్త చట్టాన్ని తెరపైకి తెచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**డబ్బులు ఇస్తారా టాక్స్ కడతారా?**
ఆస్ట్రేలియా ప్రతిపాదించిన ఈ కొత్త న్యూస్ బార్గెయినింగ్ ఇన్సెంటివ్ ప్రకారం.. మీడియా సంస్థలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోని ప్లాట్‌ఫారమ్‌లపై వారి ఆస్ట్రేలియా ఆదాయంలో 2.25 శాతం పన్ను విధిస్తారు. ఒకవేళ ఆయా సంస్థలు జర్నలిజానికి తగిన డబ్బు చెల్లిస్తే.. వారికి పన్ను రాయితీలు లభిస్తాయి. ఈ చట్టం ద్వారా ఏటా సుమారు 200 నుంచి 250 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**జర్నలిజం అంటే ప్రజాస్వామ్యానికి ప్రాణం:**
పెద్ద అంతర్జాతీయ సంస్థలు న్యూస్ కంటెంట్‌ను ఉచితంగా తీసేసుకుని లాభాలు గడించడం సరికాదని ప్రధాని అల్బనీస్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం హెల్తీగా ఉండాలంటే జర్నలిజంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ చట్టం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా వార్తా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేయాలని కమ్యూనికేషన్ మంత్రి అనికా వెల్స్ నిర్ణయించారు.

**టెక్ దిగ్గజాల తిరుగుబాటు:**
గూగుల్, మెటా మాత్రం ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది కేవలం డిజిటల్ సర్వీసెస్ ట్యాక్స్ అని, వార్తా సంస్థలే తమ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా లాభపడుతున్నాయని మెటా వాదిస్తోంది. గూగుల్ సైతం ఈ పన్ను అవసరం లేదని తేల్చి చెప్పింది. ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలను వదిలేసి కేవలం తమనే టార్గెట్ చేయడం ఏంటని గూగుల్ ప్రశ్నించింది.

**అమెరికా ఒత్తిడి ఉన్నా తగ్గేదేలే:**
ఈ చట్టం ప్రధానంగా అమెరికా కంపెనీలనే టార్గెట్ చేస్తోందని అక్కడి నుంచి విమర్శలు వస్తున్నా ఆస్ట్రేలియా ప్రధాని వెనక్కి తగ్గడం లేదు. తాము ఒక సార్వభౌమ దేశం.. తమ దేశ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటాం అని ఆస్ట్రేలియా ప్రధాని ధీటుగా బదులిచ్చారు. జూలై 2 నాటికి ఈ ప్రతిపాదన పార్లమెంటు ముందుకు రానుంది. ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు, మీడియా సంస్థల మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఆస్ట్రేలియా నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇది సక్సెస్ అయితే భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా మరిన్ని దేశాలు ఈ దిశగా అడుగులు వేసే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

# మధ్యాహ్నం 2 కాగానే నిద్ర ముంచుకొస్తుందా? అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే!



ప్రతిరోజూ మధ్యాహ్నం ఒకే సమయానికి మీకు విపరీతమైన నిద్ర, అలసట వస్తున్నాయా..? ఏకాగ్రత దెబ్బతిని, పని చేయాలనిపించడం లేదా..? అయితే ఇది మీ ఒక్కరి సమస్యే కాదు. మధ్యాహ్నం వచ్చే ఈ నీరసానికి మీరు చేసే పని కంటే, మీ జీవనశైలి (ౕాఅటవర్ఎశ్రీవ) ప్రధాన కారణం.

**1. మీరు తిన్న భోజనం**
మధ్యాహ్నం పూట తెల్ల అన్నం, చక్కెర పదార్థాలు లేదా పిండి పదార్థాలు (ఝతీఎం) ఎక్కువగా ఉండే భోజనం చేస్తే.. రక్తంలో షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పెరిగి, అంతే వేగంగా పడిపోతాయి. దీనివల్ల శరీరం వెంటనే అలసిపోయి నిద్రమత్తులోకి జారుకుంటుంది.

**2. సిర్కాడియన్ రిథమ్**
మన శరీరానికి ఒక సహజమైన కాలచక్రం ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో శరీరం సహజంగానే కొంచెం చురుకుదనాన్ని తగ్గించుకుంటుంది. మీకు రాత్రి పూట సరిగ్గా నిద్ర పట్టకపోయినా లేదా నిద్రకు అంతరాయం కలిగినా, మధ్యాహ్నం వచ్చే ఈ నీరసం మరింత భయంకరంగా ఉంటుంది.

**3. కదలకుండా కూర్చోవడం**
భోజనం చేసిన వెంటనే గంటల తరబడి సీటుకే అతుక్కుపోవడం వల్ల రక్త ప్రసరణ, జీర్ణక్రియ మందగిస్తాయి. ఇది మిమ్మల్ని మరింత బద్ధకంగా మారుస్తుంది. అలాగే, శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా అలసట వస్తుంది.

**ఈ నీరసాన్ని ఎలా తగ్గించుకోవాలంటే**
మధ్యాహ్నం 2 గంటల నీరసం నుంచి బయటపడటానికి డాక్టర్లు ఈ సలహాలు ఇస్తున్నారు:
మీ భోజనంలో ప్రోటీన్లు (పప్పులు, గుడ్లు), ఫైబర్ (కూరగాయలు), ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోండి.
కార్బోహైడ్రేట్లు తగ్గించండి అంటే మధ్యాహ్నం మరీ ఎక్కువగా అన్నం లేదా స్వీట్లు తినకండి.
భోజనం చేసిన తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు అటు ఇటు నడవండి.
రోజంతా తగినంత నీరు తాగుతూ ఉండండి.
రాత్రి పూట టైంకి నిద్రపోయే అలవాటు చేసుకోండి.
మధ్యాహ్నం వచ్చే నీరసం మీ బద్ధకం కాదు, అది మీ శరీరం ఇచ్చే ఒక సిగ్నల్. మీరు తినే ఆహారం, నిద్ర, అలవాట్లను కొంచెం మార్చుకుంటే, రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు!

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## సీనియర్లు దూరమే

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతల కుటుంబాలు క్రమంగా కనుమరుగయిపోతున్నాయి. కొత్త తరం వస్తున్నా.. యువతరానికి ప్రాధాన్యత కల్పిస్తున్నా .. కొన్ని దశాబ్దాల పాటు జిల్లాపై పట్టున్న కుటుంబాలు మాత్రం టీడీపీకి క్రమంగా దూరమవుతున్నట్లే కనిపిస్తుంది. అందులో ప్రధానంగా రాయపాటి, కోడెల కుటుంబాలను చెప్పుకోవచ్చు. రాయపాటి సాంబశివరావు వయసు రీత్యా ఇక రాజకీయాల్లో పోటీ చేయలేరు. కానీ ఆయన కుమారుడు శ్రీనివాస్ కు మాత్రం టిక్కెట్ ఇచ్చేందుకు కూడా టీడీపీ నాయకత్వం వెనకాడుతుంది. తండ్రులకు ఉన్న చరిష్మా తనయులకు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పాలి.

**తొలి నుంచి టీడీపీలోనే...**

ఇక కోడెల శివప్రసాదరావు తన రాజకీయ జీవితం మొత్తం తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. పల్నాడు ప్రాంతంలో పట్టున్న నేతగా కోడెల కొన్ని దశాబ్దాల పాటు ఏలారు. కోడెల శివప్రసాదరావు ఎప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చినా కేబినెట్ లో చోటు ఉండేది. పార్టీ ఆవిర్భావ సమయంలో డాక్టర్ వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన కోడెల శివప్రసాదరావు గుంటూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలపై పట్టు సాధించారు. టీడీపీ అంటే కోడెల... కోడెల అంటే టీడీపీ గా ఉండేది. అలాంటి కోడెలకు 2014లో మంత్రి పదవి బదులు స్పీకర్ పదవి లభించింది. స్పీకర్ అయినా కోడెల శివప్రసాదరావు టీడీపీ పట్ల తన అంకిత భావాన్ని వదిలపెట్టలేదు.

**కోడెల మృతితో...**

కోడెల శివప్రసాదరావు ఆకస్మిక మరణంతో కుటుంబం ఏకాకిగా మారింది. పల్నాడు జిల్లాలో పట్టున్న కోడెల కుటుంబానికి టీడీపీ నాయకత్వం అన్యాయం చేయదని అందరూ భావించారు. కానీ కోడెల శివప్రసాదరావు తనయుడు కోడెల శిరామ్ కు గత ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు. సత్తెనపల్లి టిక్కెట్ ఆశించినా దక్కలేదు. తాజాగా రాష్ట్ర కమిటీ నుంచి కూడా కోడెల శివరాం పేరును తొలగించారు. దీంతో పల్నాడు జిల్లాలో ఉన్న కోడెల అభిమానులు మాత్రం టీడీపీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. కోడెల కుటుంబాన్ని మరీ అనాధలా చేయడమేంటని? కొన్ని దశాబ్దాల పాటు పార్టీ గెలుపు కోసం పనిచేసిన కుటుంబానికి ఇటువంటి పరిస్థితి దాపురించిందని బావురుమంటున్నారు. రానున్న కాలంలో సీనియర్ల కుటుంబాలకు కూడా ఇదే గతి పడుతుందన్న గ్యారంటీ ఏంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.

# 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!

గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.



**మెదడు పనితీరుకు, కళ్ల ఆరోగ్యానికి..**

మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసెటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

**జుట్టు, చర్మం సంరక్షణకు..**

నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. టోఫు, టెంపె, ఎడమామే వంటి పదార్థాలు గుడ్లకు దగ్గరైన ప్రోటీన్ వనరులుగా పనిచేస్తాయి. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే అవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గుడ్లు ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ముఖంపై వాపుతో ఇబ్బంది పడుతున్నారా? కారణాలు మరియు నివారణ మార్పులు ఇవే!

ఇంటర్నెట్‌లో ప్రస్తుతం రిలాక్సింగ్ ఫేస్ మసాజ్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అలాగే ముఖంలో వచ్చే ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గిస్తాయని చెప్పే హెర్బల్ షాట్స్ కూడా చాలామంది ఉపయోగిస్తున్నారు. ఇన్‌ఫ్లమేషన్ అనేది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ గాయాలు లేదా ఇన్‌ఫెక్షన్లకు ప్రతిస్పందనగా వచ్చే సహజ ప్రక్రియ. అయితే ఇది ఎక్కువకాలం కొనసాగితే హృదయ రోగాలు, మధుమేహం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. అదే విధంగా ముఖంపై వచ్చే ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఎర్రబడటం, వాపు, పఫ్‌నెస్ వంటి లక్షణాలు కనిపించి రూపాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖంపై ఇన్‌ఫ్లమేషన్ ఎక్కువకాలం కొనసాగితే ఇన్‌ఫ్లమేజింగ్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల కొల్లాజెన్, ఎలాస్టిన్ వంటి ముఖ్యమైన ప్రోటీన్లు దెబ్బతిని చర్మం ముందుగానే ముడతలు పడటం, వదులుగా మారటం, చర్మ రంగు అసమానంగా మారటం జరుగుతుంది. మొటిమలు, రోజేసియా, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు కూడా ఇన్‌ఫ్లమేషన్‌తో సంబంధం కలిగి ఉంటాయి. ఈ పరిస్థితులు చర్మాన్ని ఎర్రగా, ఉబ్బుగా చేసి నిస్సత్తువగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇన్‌ఫ్లమేటరీ స్పందనల వల్ల కళ్ల చుట్టూ నీరు నిల్వ అవడంతో ముఖం అలసటగా కనిపిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్ నుండి తక్షణ ఉపశమనం కోసం కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి. చల్లని కంప్రెస్ ఉపయోగించడం వల్ల రక్తనాళాలు కుంచించుకుని వాపు తగ్గుతుంది. మంచులో ముంచిన వస్త్రం, చల్లని స్పూన్ లేదా చిల్ మాస్క్‌ను 10-15 నిమిషాలు పెట్టుకోవచ్చు. నిద్రపోతున్నప్పుడు తలను కొంచెం ఎత్తుగా ఉంచితే రాత్రివేళ ముఖంలో ద్రవం నిల్వ కాకుండా ఉంటుంది. అలాగే మృదువైన లింఫాటిక్ మసాజ్ చేయడం ద్వారా అదనపు ద్రవం బయటకు వెళ్లేందుకు సహాయపడుతుంది.



**యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలు..**


ఆహారం, జీవనశైలి మార్పులు కూడా ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, నట్స్, గింజలు, చేపలు, సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ తగ్గించడం అవసరం. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం ద్వారా శరీరంలోని విషాలు బయటకు వెళ్లి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి కూడా ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతుంది. అందువల్ల ధ్యానం, యోగా, లోతైన శ్వాసాభ్యాసాలు వంటి పద్ధతులను పాటించడం ద్వారా ఒత్తిడిని నియంత్రించవచ్చు. ప్రతిరోజూ 7-9 గంటల నాణ్యమైన నిద్ర తీసుకోవడం శరీరానికి విశ్రాంతి ఇచ్చి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గించడంలో సహాయపడుతుంది.

**చర్మాన్ని రక్షించే ఉత్పత్తులు..**

అంతేకాకుండా చర్మ సంరక్షణలో కూడా జాగ్రత్తలు అవసరం. గట్టి సబ్బులు లేదా చర్మాన్ని ఇరిటేట్ చేసే ఉత్పత్తులు వాడకూడదు. అలొవెరా, కామొమైల్, గ్రీన్ టీ వంటి సాంత్వన కలిగించే పదార్థాలు ఉన్న ఉత్పత్తులను ఎంచుకోవాలి. అలాగే నియమిత వ్యాయామం చేయడం ద్వారా రక్తప్రసరణ మెరుగై శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లు చర్మానికి హానికరమైనవిగా మారుతాయి. వీటిని తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రోబయోటిక్స్ వంటి పదార్థాలు కూడా ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ మార్పులను పాటించడం ద్వారా శరీరంలో, ముఖంలో ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అయితే సమస్యలు ఎక్కువకాలం కొనసాగితే వైద్యుడిని లేదా చర్మ నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా: కేవలం జీర్ణక్రియకే కాదు.. ఈ ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా తప్పనిసరి!

పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..! ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.కండరాలకు శక్తిని ఇస్తుంది..ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది.



సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పేగుల ఆరోగ్యం మెరుగైతే.. పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# మళ్లీ దంచేశారు

## సన్‌రైజర్స్‌కు వరుసగా అయిదో విజయం
## ముంబయిపై 244 పరుగుల ఛేదన
## చెలరేగిన హెడ్, క్లాసెన్, అభిషేక్
## రికెల్టన్ శతకం వృథా



ముంబయి: సన్‌రైజర్స్ హైదరాబాద్ రెచ్చిపోయింది. బుధవారం పరుగుల వరద పారిన ఐపీఎల్ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించింది. రికెల్టన్ (123 నాటౌట్; 55 బంతుల్లో 10ఐ4, 8ఐ6) మెరుపు శతకం బాదడంతో మొదట ముంబయి 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. విల్ జాక్స్ (46; 22 బంతుల్లో 5ఐ4, 3ఐ6) సత్తా చాటాడు. ఇషాన్ మలింగ (1/29) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. హెడ్ (76; 30 బంతుల్లో 4ఐ4, 8ఐ6), క్లాసెన్ (65 నాటౌట్; 30 బంతుల్లో 7ఐ4, 4ఐ6), అభిషేక్ శర్మ (45; 24 బంతుల్లో 4ఐ4, 3ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. బుమ్రా బంతితో విఫలమయ్యాడు. 4 ఓవర్లలో 54 పరుగులిచ్చి, ఒక్క వికెట్టూ పడగొట్టలేకపోయాడు.

దంచేసిన సన్‌రైజర్స్: దుర్భేద్యమైన లైనప్ ఉన్న సన్‌రైజర్స్ ముందు ఎలాంటి లక్ష్యమైనా సురక్షితం కాదని మరోసారి రుజువైంది. కొండంత స్కోరును ఆ జట్టు అలవోకగా అందుకుంది. ముఖ్యంగా ఓపెనింగ్ జంట అభిషేక్ శర్మ, హెడ్ ఆట అదరహో. తమదైన శైలిలో భీకరంగా విరుచుకుపడ్డ ఈ బ్యాటర్లు ఛేదనలో సన్‌రైజర్స్‌కు అదిరే ఆరంభాన్నిచ్చారు. ముంబయి బౌలింగ్‌ను తుత్తునియలు చేశారు. 8 ఓవర్లకే స్కోరు 126/0. అభిషేక్, హెడ్ ఇద్దరూ సిక్స్‌లు, ఫోర్లతో చెలరేగిపోయారు. బౌల్ట్ బౌలింగ్‌లో సిక్స్‌తో ఖాతా తెరిచిన అభిషేక్.. బుమ్రా స్లో బంతినీ సిక్స్‌గా మలిచాడు. బౌల్ట్ ఓవర్లో హెడ్ ఏకంగా మూడు సిక్స్‌లు దంచేశాడు. ఓపెనర్ల జోరుతో బుమ్రా తన రెండో ఓవర్లో 18 పరుగులు సమర్పించుకున్నాడు. హెడ్ 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. అతడు వరుసగా 6, 6, 4 బాదడం, అభిషేక్ ఓ ఫోర్ కొట్టడంతో ఏడో ఓవర్లో అశ్వని ఏకంగా 23 పరుగులు ఇచ్చుకున్నాడు. అయితే పరుగుల వరద పారిస్తూ లక్ష్యం దిశగా దూసుకెళ్తున్న సన్‌రైజర్స్‌కు ఒక్కసారిగా షాక్. మూడు పరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు పడగొట్టిన ముంబయి.. బలంగా పోటీలోకి వచ్చింది. 9వ ఓవర్లో వరుస బంతుల్లో అభిషేక్, ఇషాన్ కిషన్‌లను ఔట్ చేయడం ద్వారా ముంబయిలో ఘజన్‌ఫర్ ఉత్సాహం నింపగా.. ప్రమాదకరంగా సాగుతోన్న హెడ్‌ను హార్దిక్ వెనక్కి పంపాడు. ఏకపక్షంగా సాగుతున్న మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ క్లాసెన్ ధాటైన బ్యాటింగ్‌తో సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. నితీశ్ సహకరిస్తుండగా ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును నడిపించిన అతడు.. సన్‌రైజర్స్ పైచేయిలో కొనసాగేలా చేశాడు. ఘజన్‌ఫర్ ఓవర్లో క్లాసెన్ రెండు సిక్స్‌లు కొట్టాడు. 16 ఓవర్లకు సన్‌రైజర్స్ స్కోరు 212/3. ఆ జట్టు సమీకరణం తేలికైపోయింది. ఆఖరి నాలుగు ఓవర్లలో 32 పరుగులు చేయాల్సిన పరిస్థితి. నితీశ్ ఔటైనా.. క్లాసెన్, సలీల్ అరోరా (30 నాటౌట్; 10 బంతుల్లో 2ఐ4, 3ఐ6) ఎలాంటి డ్రామాకు అవకాశమివ్వలేదు. మ్యాచ్‌ను ముగించే బాధ్యతను అరోరా తీసుకున్నాడు. బలమైన షాట్లతో విరుచుకుపడ్డ అతడు.. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టాడు. హార్దిక్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్లో అతడు రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టడంతో విజయం సన్‌రైజర్స్ సొంతమైంది. విలువైన ఇన్నింగ్స్ ఆడిన క్లాసెన్.. నితీశ్ (21)తో నాలుగో వికెట్‌కు 80, సలీల్ అరోరాతో అభేద్యమైన అయిదో వికెట్‌కు 36 పరుగులు జోడించాడు.



## 'బ్యాట్‌లో ఏఐ చిప్' విమర్శలు.. అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన వైభవ్

టీనేజీ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో అదరగొడుతున్నాడు. బౌలర్ ఎవరనేది సంబంధం లేకుండా క్రీజులోకి వచ్చిరావడంతోనే భారీ షాట్లతో విరుచుకుపడుతున్నాడు. ఇటీవల సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో 36 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఈ 15 ఏళ్ల కుర్రాడు ఇప్పటివరకు ఈ ఐపీఎల్‌లో 9 మ్యాచ్‌ల్లో 400 పరుగులు చేసి అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. వైభవ్ ఆటను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది దిగ్గజ క్రికెటర్లు ప్రశంసిస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన క్రికెట్ విశ్లేషకుడు నౌమాన్ నియాజ్ మాత్రం ఎలాంటి ఆధారాలు లేకుండా వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌లో ఏఐ చిప్ ఉండొచ్చంటూ నోరుపారేసుకున్నాడు. ఈ విమర్శలకు వైభవ్ గట్టిగానే బదులిచ్చాడు.మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం తనపై ఆరోపణల గురించి సూర్యవంశీని అడగ్గా.. "ఆ దేవుడే బ్యాటులో ఏదో పెట్టాడు. నీ బ్యాట్‌లో ఏదో ఇస్తున్నానని భగవంతుడు పైనుంచి ముందే చెప్పాడు. నేను ఆ బ్యాట్‌నే వినియోగిస్తున్నాను" అంటూ ఘాటైన సమాధానమిచ్చి విమర్శలకు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియోను బుధవారం రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వైభవ్ వయసులో చిన్నవాడే అయినా తనపై ఆరోపణలు చేస్తున్న వారికి తగినరీతిలో సమాధానమిచ్చాడని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# అఖిల్ సినిమాకు కింగ్ రిపేర్లు!




ఫ్యామిలీ బ్యాగ్రౌండ్‌తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోల్లో కొంత మంది ఇప్పటికీ స్టార్ డమ్‌ని సొంతం చేసుకోలేకపోతున్నారు. కమర్షియల్ సక్సెస్‌లు వారికి అందని ద్రాక్షలా మారుతున్నాయి. అయినా సరే కొంత మంది పట్టువదలని విక్రమార్కుల్లా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందులో అఖిల్ అక్కినేని ముందు వరుసలో నిలుస్తున్నాడు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా -సిసింద్రి-తో కెరీర్ ప్రారంభించినా హీరోగా మాత్రం ఇప్పటికీ సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోతున్నాడు.వి.వి.వినాయక్, హీరో నితిన్‌ని నమ్ముకుని -అఖిల్- మూవీతో హీరోగా అరంగేట్రం చేసినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. ఫస్ట్ మూవీ అని ఎంతో శ్రమించి చేస్తే భారీ డిజాస్టర్ పలకరించి షాక్ ఇచ్చింది. ఆ తరువాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి సినిమాలు చేసినా సేమ్ రిజల్ట్. సురేందర్ రెడ్డిని నమ్ముకుని చేసిన -ఏజెంట్- డిజాస్టర్లకే బాప్‌గా నిలిచి కోలుకోలేని దెబ్బకొట్టింది. కథే లేకుండా కంగాలీగా చేసిన సినిమా అంటూ స్వయంగా ప్రొడ్యూసరే సోషల్ మీడియా వేదికగా ప్రకటించడం తెలిసిందే.

అక్కినేని ఫ్యామిలీ నుంచి హీరోగా అరంగేట్రం చేసి ఇన్నేళ్లవుతున్నా సరైన కమర్షియల్ సక్సెస్ దక్కకపోవడంతో ఆలోచనలో పడిన అఖిల్ ఈ సారి ఖచ్చితంగా సక్సెస్‌ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇందు కోసం మోడ్రన్ స్టోరీస్‌ని పక్కన పెట్టి పక్కా పల్లెటూరి స్టోరీతో చేసిన మూవీ -లెనిన్-. కిరణ్ అబ్బవరంతో వినరో భాగ్యము విష్ణుకథ- మూవీని రూపొందించిన మురళీ కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. సితార నాగవంశీతో కలిసి నాగార్జున నిర్మిస్తున్నారు.

షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాపై అఖిల్ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. రిలీజ్ విషయంలో చాలా రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ సినిమాకు ప్రస్తుతం మార్పులు చేర్పులు చేస్తున్నారట. కింగ్ నాగార్జున పలు మార్పులు సూచించడంతో టీమ్ ప్రస్తుతం ఆ మార్పులు చేస్తోందని,అవి పూర్తయిన తరువాత సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తుందని ఇన్ సైడ్ టాక్.

### కాంస్య బ్యూటీ కృతి సనన్ వెకేషన్ గోల్స్ సెట్ చేసింది



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com